

నేటి వార్తలకు...నేడే అక్షర రూపం

# భూగోళ E-NEWS

Published from Bhupalapally | సంపుటి :14 | శనివారం,26 ఏప్రిల్ 2025 | సంచిక :250





## ఉపాధి పనుల నిర్వహణపై అధికారులతో సమీక్ష

ప్రతీ రోజూ రూ.307 వేతనం వచ్చేలా పని చేపించాలి

జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను ..

2లో

## రైతు సమస్యలు తీర్చేందుకే..

# భూ భారతి చట్టం ..



- చరిత్రలో నిలిచిపోనున్న భూభారతి
- గతంలో ధరణితో ఇబ్బంది పడ్డ రైతులు
- వారి ఇక్కట్లను తొలగించేందుకే ఈ చట్టం
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

2లో

# వేగంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర,కలెక్టర్ రాహుల్ శర్మ

రేగొండలో ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనుల పరిశీలన



**భూపాలపల్లి భూగోళం ప్రతినిధి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలతో వేగంగా పూర్తిచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ లు అన్నారు. శుక్రవారం రేగొండ ఎంపిడిఓ కార్యాలయంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇంటిని ఎమ్మెల్యే కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణ నాణ్యతను పర్యవేక్షించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల నివాస అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇండ్లు లేని నిరుపేదలకు ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా కొనసాగిస్తుందని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన గృహాలందించేందుకు సంబంధిత శాఖల అధికారు లు సమన్వయంతో పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ..

# జవాబు దారిగా ఉండాలి




ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తప్పులు చేస్తే సహించేది లేదు

ధాన్యం తరలింపు పై ప్రత్యేక దృష్టి సారించాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ధాన్యం కొనుగోలు పై సమీక్ష

**భూపాలపల్లి భూగోళం ప్రతినిధి:** రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎవరు తప్పులు చేసినా సహించేది లేదని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో

2లో

BHOOGOLAM
శనివారం
26 ఏప్రిల్ 2025


# రైతు సమస్యలు తీర్చేందుకే కొత్త చట్టం

**రేగొండ, భూగోళం :** రైతుల సమస్యలు తీర్చేందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొత్త చట్టాన్ని అమలు చేస్తుందని భూభారతి చట్టం చరిత్రలో నిలిచిపోతుందని గతంలో ధరణి తో రైతులు ఇబ్బంది పడ్డారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం రేగొండ గోరి కొత్తపల్లి మండలాల్లో భూ భారతి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భూ భారతి చట్టంపై అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరణి వల్ల పట్టా జారీలో ఏదైనా పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చిన ట్లు తెలిపారు.

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో




అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. గ్రామ పహణి కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ధరణి వచ్చిన తరువాత పహణిలో నమోదులు జరగలేదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో రవి, మండల ప్రత్యేక అధికారి సునీల్, తహసిల్దార్ శ్వేత మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు జాబుదారీగా ఉండాలి




(మొదటి పేజీ తరువాయి)

రెవెన్యూ, పౌర సరఫరాలు, డిఆర్డీఏ, సహకార, వ్యవసాయ, సింగిల్ విండో చైర్మన్, ట్రాన్స్ పోర్టర్లుతో యాసంగి దాన్యం కొనుగోలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి దగ్గర సమస్యలున్నాయని, సరిదిద్దుకోవాలని సూచించారు. నేను రైతులు పడుతున్న ఇబ్బందులు చెపుతున్నానని, పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులు ప్రశ్నిస్తే జవాబులు చెప్పలేని పరిస్థితి ఏర్పడిందని, రైతులకు నష్టం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా చేయడం లో ఎందుకు జాప్యం జరుగుతోందని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో జరిగే సంఘటనలు తాను చెప్తున్నానని రైతులను ఇబ్బందులు పెడితే ఈ ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. గన్ని బస్తాలు తగ్గించి ఇస్తున్నారని సింగిల్ విండో చైర్మన్లు ఎమ్మెల్యే దృష్టికి తేగా తప్పులు జరుగకుండా చర్యలు తీసుకోవాలని డిఎం ను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో పరదాలు, టార్పాఫలిన్లు, కాంటాలు ఇవ్వడం లేదని అలాట్మెంట్ కూడా చేయడం లేదని తక్షణమే ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తప్పులు జరుగుతే ఎందుకు చర్యలు



తీసుకోవద్దని ఆయన ప్రశ్నించారు.

కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి సకాలంలో దాన్యం రవాణాలో ఇబ్బందులు వస్తే బ్లాక్ లిస్టులో పెడతామని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లను హెచ్చరించారు. ధాన్యం రవాణా వాహనాలకు జీపీఆర్ఎస్ పెట్టాలని, ఆర్టిఓ ద్వారా తనిఖీ చేపిస్తామని తెలిపారు. అన్ని వాహనాలు నంబర్లతో సహా డ్రైవర్ ఫోన్ నంబర్లు ఇవ్వాలని సూచించారు. ధాన్యం కొనుగోలు జరిగి ట్రక్ షీట్ ఇచ్చిన తరువాత రైతులకు భాద్యత లేదని, కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లదే భాద్యతని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, డిఆర్డివో నరేష్, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి వీరు నాయక్, సింగిల్ విండో చైర్మన్లు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు, ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల నిర్వహణపై అధికారులతో సమీక్ష



**పరకాల భూగోళం:**పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీల పండ్ల నిర్వహణపై పరకాల ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన పరకాల నడికూడ కమలాపురం మండలాల ఎంపీడీవో ఎంపీవో ఏపీవో ఈసీ పంచాయతీ కార్యదర్శులకు టెక్నికల్ అసిస్టెంట్ లకు కంప్యూటర్ ఆపరేటర్స్ ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఏప్రిల్ మొదటి తేదీ నుండి నూతన ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయినందున ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనికి వచ్చే విధంగా అవగాహన కల్పించాలని వారికి ప్రతి రోజూ 307 రూపాయల వేతనం వచ్చేలా పని చేపించాలని ఏపీఓలు ,టెక్నికల్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లను ఆదేశించారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ లు పని ప్రదేశంలో మస్టర్ ప్రకారం యాప్ ద్వారా అటెండెన్స్ నమోదు చేస్తున్నారా లేదా అని వారంలో ఒకరోజు అయినా తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు. నడి కూడ ఎంపీడీవో గజ్జెలవిమల. కమలాపురం ఎంపీడీవో గుండె బాబు. కమలాపురం ఎంపీ ఓ చేతన్ కుమార్ రెడ్డి . నడి కూడ ఎంపీఓ రవి మరియు పరకాల ఏపీఓ ఇందిర నడికుడ ఏపీవో విద్యావతి కమలాపురం ఏపీఓ రమేష్ అదే విధంగా మూడు మండలాల ఈసీ పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్ లు కంప్యూటర్ ఆపరేటర్స్ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

## మరిపెడ పీహెచ్‌సీ వైద్యాధికారి గుగులోత్ రవి




**మరిపెడ, భూగోళం :** ప్రతీ ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని దీని ద్వారా కీటకముల ద్వారా సంక్రమించే మలేరియా వంటి జబ్బులను నివారించుకోవచ్చని మరిపెడ పీహెచ్‌సీ వైద్యాధికారి గుగులోత్ రవి అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మరిపెడ పట్టణంలోని పలు కాలనీలలో ఆరోగ్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దోమలు కుట్టడంతో మలేరియా, ఫైలేరియా, డెంగీ, తదితర జ్వరాలు వస్తాయన్నారు. ప్రతీ మంగళవారం, శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. మురుగు నీరు ఉన్న ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేసి దోమల లార్వాలను నిర్వీర్యం చేయాలన్నారు. ఎవరైనా జ్వరాల బారినబడితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలన్నారు. ఆ జ్వర తీవ్రను బట్టి రక్త పరీక్షలు చేసి రోగ నిర్ధారణ చేసి మందులను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, హెల్త్ సూపర్వైజర్లు కృష్ణ, వెంకన్న, సుదర్శన్, మాధవి, లక్ష్మి, సాయిశ్రీ, సిరి, హెల్త్ అసిస్టెంట్లు వీరయ్య, నర్సయ్య, ఏఎన్ఎంలు సరళ, ఝాన్సీ, శ్రీదేవి, నాగమణి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ కార్యాచరణపై కేటీఆర్ సేనకు పలు సూచనలు

### కేటీఆర్ ను కలిసిన కేటీఆర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేష్



**భూపాలపల్లి, భూగోళం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి కేటీఆర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేష్ పుట్టినరోజు సందర్భముగా మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఈనెల 23న నరేష్ కు ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భముగా నరేష్ గురువారం కేటీఆర్ ను హైదరాబాదులోని తన నివాసంలో మర్యాదపూర్వకముగా కలిసారు. ఈ సందర్భముగా నరేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని అందుకోసం ప్రతి కార్యకర్త సైనికుడులా పని చేయాలని పేర్కొన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కొరకు కృషి చేయాలని సూచించినట్లు ఈ సందర్భముగా నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో రోడ్డు ప్రమాదం

## మరిపెడ వాసి మృతి

## అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు





**మరిపెడ, భూగోళం :** రోడ్డు ప్రమాదంలో మరిపెడ వాసి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... మరిపెడ పట్టణంలోని పూలబజార్‌కు చెందిన ఎడమ కంటి వంశీ (25) ఖమ్మం జిల్లా కేంద్రానికి సొంత పనిపై వెళ్లాడు. ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.. మృతుడి తండ్రి తన బాల్యదశలోనే తండ్రిని కోల్పోయాడు. దీంతో తన కుమారుడిని తల్లి కళావతి కంటికి రెప్పలా కాపాడుకుంటూ పోషిస్తోంది. మాతృశోకాన్ని చూసి పలువురు కంట తడి పెట్టారు. వంశీకి వివాహం కాకపోవడంతో స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారం జిల్లేడు, రావి చెట్టుకు వివాహం జరిపించి అనంతరం మృతదేహాన్ని ఖననం చేశారు. అంత్యక్రియల్లో స్థానికులు ఆకుల శ్రీను, ఆకుల సోమన్న, తల్లాడ అశోక్, కాటేపల్లి సత్యనారాయణ, బాబు, శ్రీను, స్నేహితులు పాల్గొన్నారు.

# ఊరు వాడా ఉప్పెనలా కదులుదాం..

### రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం..

### బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి




**పరకాల భూగోళం:**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి కాంగ్రెస్ పార్టీలకు వణుకు పుట్టే విధంగాఊరు వాడా ఉప్పెనలా కదులుదాం ఓరుగల్లు రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం అని పరకాల పట్టణ బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి మహిళా నాయకురాలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరుగుతున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులు కదిలి రావాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని, మన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కనీ విని ఎరుగని రీతిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో పరకాలను అభివృద్ధి చేశారని తెలిపారు. అలాంటి అభివృద్ధి ప్రదాత ఉద్యమాల ఖిల్లా వరంగల్ జిల్లాలో బిఆర్ఎస్ రజతోత్సవ సభను ఈ నెల 27న నిర్వహిస్తున్నారని ఆ సభకు ప్రతి ఒక్కరు వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

# పర్వతగిరిలో హెూమియో వైద్య శిబిరం

**పర్వతగిరి భూగోళం :** పర్వతగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెూమియో వైద్య శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక హెూమియో వైద్యురాలు డాక్టర్. ఎం. జ్యోష్న ఎం శ్రీనివాస్ ఎంఎన్ఓ. హేమలత పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో మలేరియా పై అవగాహన ర్యాలీ




**గణపురం, భూగోళం :** మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో మలేరియా పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మొదట ఆసుపత్రిలో మలేరియా పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మలేరియా బారిన పడిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యాధికారిణి అనూష వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు సాయి సుచరిత సూపర్వైజర్ రాజేశ్వరి స్టాఫ్ నర్సులు సరిత సుప్రియ ల్యాబ్ టెక్నీషియన్ రజిత హెల్త్ అసిస్టెంట్ వేణు ఏఎన్ఎంలు వినోద జ్యోతి శ్రీలత సుజాత రజిత లతోపాటు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

**-తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి**

**-మండల కేంద్రంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ -ఎన్టీఆర్ సెంటర్ లో మృతులకు ఘన నివాళి**

**గణపురం భూగోళం:** జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై టెర్రరిస్టుల దాడి అత్యంత హేయమైన, పిరికిపంద చర్య అని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి అన్నారు. ఉగ్రదాడిని నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ మేరకు ఎన్టీఆర్ సెంటర్ లో కొవ్వొత్తులు వెలిగించి శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, మార్త రమణయ్య, దూలం



కుమారస్వామి గౌడ్, బోనాల శంకర్, మామిండ్ల చంద్రమౌళి గౌడ్, మచ్చిక లక్ష్మీ నారాయణ గౌడ్, వడ్లకొండ చేరాలు గౌడ్, దాసరి చంద్రమౌళి, రతన్ సింగ్, జలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గణపురం రెండో అంగన్వాడీ కేంద్రంలో

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే





**గణపురం, భూగోళం:** గణపురం మండల కేంద్రంలోని రెండవ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్, అక్షరాభ్యాస కార్యక్రమాలను అంగన్వాడి టీచర్ రేగూరి సరోజన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిడబ్ల్యుఓ మల్లేశ్వరి సూపర్వైజర్ లక్ష్మీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మూడు ఆరు సంవత్సరాల పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మృతులకు ఘన నివాళి..



**టేకుమట్ల భూగోళం:** ఇటీవల కాశ్మీర్ పహాల్గం ప్రాంతంలో పాకిస్తానీ తీవ్రవాదులు 30 మంది టూరిస్టులను అతి కిరాతకం కాల్చి చంపడం హిందూ బంధువులందరికీ ఎంతో మనోవేదనకు గురి చేసిందని ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం టేకుమట్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పాకిస్తాన్ తీవ్రవాదుల చేతిలో హతమైన హిందూ బంధువులందరి ఆత్మ శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు బండ శ్రీ కాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగీ రవి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, కాంగ్రెసమండల నాయకులు వంగ నరేష్, కోయల చిరంజీవి, పెసర విగ్నేష్ బిక్కినేని సంపత్ రావు, అరే కొండ రాజయ్య, పంజాల రవి, పాల్గొన్నారు.

## చిట్యాలలో శాంతి ర్యాలీ



**చిట్యాల భూగోళం :** జమ్ము కాశ్మీర్ లోని పహల్గామ్ పై ఉగ్రదాడి పిరికి పంద చర్య అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించి, మానవహారం చేపట్టారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు, హిందూ సంఘాలు ,యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు కదం తొక్కి కదులుదాం..

### ఆలయ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు



**పరకాల భూగోళం:** పరకాల ఏప్రిల్ 25 టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఈనెల ఏప్రిల్ 27 వరంగల్ లో ఎల్కతుర్తి లో ఏర్పాటు చేసిన రజితోత్సవ సభ కు తెలంగాణ యావత్ రాష్ట్ర ప్రజలంతా ఒక్కటై కదం తొక్కుతూ కదిలి రావాలని పరకాల నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల ప్రజలంతా భారీ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో హాజరై బి ఆర్ ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని పరకాల శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు కోరారు. ఈ సందర్భంగా గందెవెంకటేశ్వర్లు మాట్లాడుతూ టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజలను ఆగమయ్యే రోజులు వచ్చాయని కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందని మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుతున్నారు . ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రైతాంగం ఆగమైందని ఇప్పటికైనా తెలంగాణ ప్రజలంతా మేల్కొని కాంగ్రెస్ పాలన నుండి విముక్తి పొందాలంటే బీఆర్ఎస్ పార్టీని మళ్లీ గెలిపించుకొని కెసిఆర్ ని ముఖ్యమంత్రి ని చెయ్యాలి. భారత రాష్ట్ర సమితి బి ఆర్ ఎస్ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పురస్కరించ ుకున్నందున ఈనెల 27న జరిగే జరగబోయే టిఆర్ఎస్ రజితోత్సవ సభకు పరకాల నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల నుండి గ్రామాల నుండి గులాబీ దండై ప్రజలంతా తరలిరావాలని బి ఆర్ ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు.

## రజతోత్సవ బహిరంగ సభకు భారీగా తరలిరావాలి

### బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కోలపాక బిక్షపతి

**రేగొండ భూగోళం :** ఈనెల 27న బిఆర్ఎస్ తలపెట్టిన రజోత్సవ భారీ బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి వెళ్లాలని బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి పిలుపునిచ్చారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిల ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలో బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కోలపాక బిక్షపతి ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుడారు. కార్యక్రమంలో నాయకులు గుర్రాల సుమన్ రెడ్డి, గోగుల చంద్రశేఖర్ రెడ్డి, మేకల రమణారెడ్డి, మేకల శంకర్, మేకల రాజు, దుంపేటి పోషాలు, ఏనుగు లింగారెడ్డి, రొంటాల ప్రశాంత్, భూటాన్ బుచ్చిరెడ్డి, మైసస్ సృజన్, మైస వీర్రాజు, రాజశేఖర్, పోలేపాక అజిత్ డార్విన్, చల్ల అశోక రెడ్డిపాల్గొన్నారు.



EDITOR K.S. Jagan, Printed, published Owned by Shanthi Publications, C/o Shanthi Offset Printers, Main road, Bhupalapally, Dist : Jayashankar Bhupalapally, Telangana(India)-506169. R.N.I.No. APTEL05521,Regd.No.67907.Postel Licence No. HNK/38/2016-2018,Cell No :9573644584